# AKHANDA BHOOMI - 20-02-2024

AKHANDA BHOOMI
అఖండ భూమి
సంచలన దినపత్రిక
20 Feb 2024 - Page 10
మంగళవారం ఫిబ్రవరి 20-02-2024

## ఎండి చేపల ఉత్పత్తులపై మహిళలకు శిక్షణ తరగతులు



నక్కపల్లి మండలం న్యూస్ (అఖండ భూమి) మండలం లోని డిఎల్ పురం లో సోమవారం ఎండి చాపల ఉత్పత్తులు చేపల ద్వారా ఎటువంటి రకాలు తయారు చేయవచ్చు అనేది పై మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సిఐఎఫ్ టి విశాఖపట్నం రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్ పి సబ్ ప్లాన్ నిధులలో భాగం గా ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అధిక కాలం నిలువ ఉండే సౌకర్యవంతమైన మత్స ఉత్పత్తులపై ఈ శిక్షణలో పలు మెలకువలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 20 మంది వెనుకబడిన తరగతులకు చెందిన మహిళలకు మదర్ తెరిసా, ఎస్ హె చ్ జి మహిళలకు మూడు రోజులు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. నాణ్యమైన ఎండు చేపల తయారీ చేప పచ్చళ్ళు ,రొయ్య పౌడర్, చట్నీలు రకాలపై ఈ శిక్షణలో వివరించారు వీటి నిర్వహణ పట్ల డాక్టర్ శ్రీధర్ కొన్ని విషయాలు వివరించారు. ఈ కార్యక్రమానికి లో ఆయన మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. నేర్పించిన నైపుణ్యాలను నేర్చుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. శాస్త్రవేత్తలు మధుసూదన రావు, విజి, ఎఫ్ టి ఓ. శృతి, నక్కపల్లి అగ్రికల్చరల్ ఎఫ్ పి సి ఎల్ సీఈఓ గింజాల అప్పారావు, గింజాల వెంకట రమణ శిక్షణ కార్యక్రమం ఉద్దేశించి పలు అంశాలపై మాట్లాడారు. శిక్షిణ కార్యక్రమానికి సంబంధించిన ట్రైనింగ్ మెటీరియల్ ను ఆవిష్కరించి వస్తు సామాగ్రిని అందచేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.